# పెన్ పవర్

ప్రజాగళానికి అక్షర రూపం | తెలుగు దిన పత్రిక

## తూర్పుగోదావరి

మంగళవారం | 10, ఏప్రిల్ 2018 | పేజీలు 8


# ఇన్‌ఛార్జి పాలనలో జెఎన్‌టియుకె

- ఇన్‌ఛార్జి ఉపకులపతిగా ప్రొ.ఎస్.రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ
- ఇంకా పూర్తికాని వెతుకులాట

కాకినాడ రూరల్, పెన్‌పవర్ : జెఎన్‌టియుకె విసిగా పదవి కాలాన్ని పూర్తి చేసుకుని అన్ని వర్గాల సన్మానాలు పొంది సోమవారం భాగ్యనగరానికి పయనమైన విఎస్ఎస్.కుమార్ స్థానంలో పూర్తి స్థాయి ఉపకులపతిని నియమించేందుకు ఇంకా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తూనే ఉంది. సంస్థాగతంగా ఎన్నుకోవాలా బయట వ్యక్తులకు బాధ్యతుల ఇవ్వాలా అన్న విషయంలో ఇంకా సస్పెన్స్ కొనసాగుతునే ఉంది. అయితే అంచనాలు తారుమారు చేస్తూ ఇన్‌ఛార్జి పాలనలో జెఎన్‌టియుకెను ప్రస్తుతం కొనసాగించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక అమలు చేస్తోంది. అందుకు అనువుగా పావులు కదిపింది. ఇంతవరకూ ఎన్నడూ బయటకురాని ప్రొఫెసర్ పేరును తాత్కాలిక ఉపకులపతిగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మచిలీపట్నం కృష్ణా విశ్వవిద్యాలయానికి చెందిన ఉపకులపతి ప్రొ.ఎస్. రామకృష్ణారావును జెఎన్‌టియుకె బాధ్యతలను అప్పగించింది. దాంతో సోమవారం రాత్రి ఆయన



ప్రొ.ఎస్. రామకృష్ణారావు

కాకినాడలోని జెఎన్‌టియుకెలో ఇన్‌ఛార్జి ఉపకులపతి బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుత ఉపకులపతి ప్రొ.విఎస్ఎస్.కుమార్ పదవీ కాలం సోమవారంతో ముగియడంతో ఇన్‌ఛార్జి ఉపకులపతిగా ప్రొ.ఎస్. రామకృష్ణారావుని నియమిస్తూ రాష్ట్ర ■ మిగతా 2లో

## ఇన్‌ఛార్జి పాలనలో జెఎన్‌టియుకె

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇన్‌ఛార్జి ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొ.ఎస్.రామ కృష్ణారావు ని విశ్వ విద్యాలయాల అధికారులు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు కలిసి తమ హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రొ.ఎస్.రామకృష్ణారావు మాట్లాడుతూ యూనివర్శిటీ అధికారులు, సిబ్బంది సహాయ సహకారాలతో జెఎన్‌టియుకె అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కె. పూర్ణానందం, ఓఎస్‌డి ప్రొ.కెవి. రమణ, రిజిస్ట్రార్ ప్రొ.వివి.సుబ్బారావు, డైరెక్టర్‌లు, ప్రోగ్రాం డైరెక్టర్‌లు, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జెఎన్‌టియుకె ఉపకులపతి పోటీల్లో యూనివర్శిటీలో ఉన్న డైరెక్టర్ రామలింగరాజు పేరు గట్టిగానే వినిపించిన సంగతి తెలిసిందే. ఇంతవరకు జెఎన్‌టియుకె చరిత్రలో బయటనుంచి వచ్చిన ప్రొఫెసర్లె విసి బాధ్యతలను నిర్వహించారు. గతంలో ఇన్‌ఛార్జి బాధ్యతలను మాత్రం జెఎన్‌టియుకెలోని రెక్టార్ స్థాయి డైరెక్టర్లు నిర్వహించారు. కానీ తొలిసారిగా ఇంకొక విశ్వవిద్యాలయానికి చెందిన విసికి పూర్తి స్థాయి ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగించడం ఇదే తొలిసారి.


DECCAN Chronicle

10 APRIL 2018


# JNTUK V-C'S TERM OF DUTY FINISHES

DC CORRESPONDENT
KAKINADA, APRIL 9:

Jawaharlal Nehru Technological University Kakinada (JNTUK) vice-chancellor V.S.S.Kumar's three-year term concluded on Monday. Krishna University vice-chancellor S. Ramakrishna Rao has been appointed incharge vice-chancellor for JNTUK. He assumed charge on Monday night at the University.

Directors and the officials of JNTUK felicitated Mr Kumar on Monday evening. The programme was presided over by registrar V.V. Subba Rao. Mr Kumar said that he had tried to improve the educational standards at the University by introducing Massive Open Online Courses (MOOCS) based on the employability requirement with the concept of internal mentor to run effectively.

He said that he provided leadership development initiatives to students by introducing business practices like entrepreneurship programmes and allowed them to prove themselves. Under his guidance JNTUK stood as an epitome of high quality education and employment. He had proven his expertise in maintaining foreign collaborations and said that he was committed to mission of innovation by strengthening dual degree programmes in B.Tech and M.Tech.